14-10-2022 ప్రాత:మురళి ఓంశాంతి "బాప్ దాదా" మధువనం

"మధురమైన పిల్లలూ - మీరు చదువును ఎంతో గౌరవించాలి. రోగగ్రస్థులుగా ఉన్నా, చనిపోయే విధంగా ఉన్నా, క్లాసులో కూర్చోండి, జ్ఞానామృతం నోటిలో ఉన్నప్పుడు తనువు నుండి ప్రాణము పోవాలి అని అంటారు"

ప్రశ్న:- చాలా మంది పిల్లలు కూడా తండ్రి నుండి విముఖులుగా చేయడానికి నిమిత్తులుగా అవుతారు - ఎప్పుడు మరియు ఎలా?

జవాబు:- ఎవరైతే పరస్పరము సోదరీ-సోదరులపై అలిగి చదువును వదిలేస్తారో మరియు గురువుకు నింద తీసుకొచ్చేవారిగా అవుతారో, వారిని చూసి అనేకులు తండ్రి నుండి విముఖులుగా అవుతారు. ఈ రోజు బాగా చదివి, రేపు చదువును వదిలేస్తే, మీరు చదవండి అని ఇతరులకు చెప్పలేరు. ఇటువంటి పిల్లలు ఉన్నత పదవి నుండి వంచితులుగా అవుతారు.

గీతము:- సభలో జ్యోతి వెలిగింది... (మెహఫిల్ మే జల్ ఉఠీ షమా...)

ఓంశాంతి. ఈ పాట అర్థాన్ని పిల్లలు అర్థం చేసుకున్నారు - ఎవరైతే ఈ పాటను తయారుచేసారో, వారికి దీని అర్థము తెలియదు. ఎన్ని వేదాలు, శాస్త్రాలు, ఉపనిషత్తులు తయారుచేసారు కానీ ఒక్కరికి కూడా యథార్థ అర్థము తెలియదు. యథార్థ అర్థము తెలియని కారణముగా సమయము వృథా చేస్తారు, ధనము వృథా చేస్తారు. తండ్రి అర్థం చేయిస్తారు - మీరు ఎన్నెన్నో మందిరాలు, వేదాలు, ఉపనిషత్తులు మొదలైనవి తయారుచేసారు. యజ్ఞ-జప-తపాదులు చేసారు. ఎంత ధనం ఖర్చు చేసారు. తండ్రి ఈ విధంగా ఎవరికి అర్థం చేయిస్తారు, ఎవరైతే జీవిస్తూ మరణించి తండ్రికి చెందినవారిగా అవుతారో, వారికి అర్థం చేయిస్తారు. కావున మీరు తండ్రికి చెందినవారిగా అయ్యారు అనగా జీవిస్తూ మరణించారు. అందుకే ఇప్పుడు తండ్రితోపాటు వెళ్ళే ఏర్పాట్లు చేసుకోవాలి. అక్కడ మీ పుట్టినరోజు లేక సంవత్సరీకము మొదలైనవి జరపరు. ఇక్కడ గాంధీగారి పేరు మీద ఎంత ఘనంగా జరుపుతారు. శివబాబా జ్ఞానమిచ్చి వెళ్ళిపోయిన తర్వాత మళ్ళీ సత్యయుగములో మీరు వారి జయంతిని జరుపుతారని కాదు, అలా కాదు. అర్ధకల్పము వరకు ఎవరు శరీరం వదిలినా, వారి సంవత్సరీకాన్ని, క్రియాకర్మలను చేయరు. అక్కడ గోదానము, పితృలకు తినిపించడము మొదలైనవి జరగవు ఎందుకంటే దానం అనేది మరుసటి జన్మలో ప్రతిఫలం లభించడము కోసము చేస్తారు. సత్యయుగములో మీరు ఈ సమయం యొక్క ప్రారబ్ధాన్ని అనుభవిస్తారు. కావున భక్తి యొక్క ఆచార-వ్యవహారాలకు మరియు జ్ఞానము యొక్క ఆచార-వ్యవహారాలకు తేడా ఉంది. విశాలబుద్ధి కలవారు ఎవరైతే ఉంటారో వారే ఈ విషయాలను అర్థం చేసుకుంటారు మరియు ఎవరైతే కల్పక్రితం విశాలబుద్ధి కలవారిగా అయి ఉంటారో, వారే ఇప్పుడు మళ్ళీ అవుతారు ఎందుకంటే మళ్ళీ అదే పాత్రను అభినయించాలి.

నలువైపులా తిరిగి వచ్చాము... అయినా ప్రతి క్షణము దూరముగానే ఉన్నాము... అని పాటలో విన్నారు. తండ్రి అంటారు, మీరు భక్తి మార్గంలో ఎంతగా కష్టపడ్డారు, అయినా నన్ను కలుసుకోలేకపోయారు ఎందుకంటే నేను ఎప్పుడైతే వస్తానో, అప్పుడే నన్ను కలుసుకోగలరు. నేను కల్ప-కల్పము సంగమయుగములోనే వస్తాను. మనుష్యులేమో పరమాత్మ ప్రతి యుగములోనూ వస్తారని అంటారు, అంతేకాక పరమాత్మకు 24 అవతారాలు ఉన్నాయని అంటారు. మరి ఇది పొరపాటే కదా. పతిత-పావనా రండి, వచ్చి పతితులను పావనంగా చేయండి అని నన్ను పిలుస్తారు. ఇప్పుడు మీ యుద్ధము మాయా రావణుడితో జరుగుతుంది. మీ యుద్ధము స్థూలమైనదేమీ కాదు. మీరు రావణుడిపై విజయం పొందుతారు. అందులోనూ ముఖ్యమైన యోధుడు ఎవరు? కామము. కావున ఈ వికారముపై విజయము పొందాలి అనగా పవిత్రముగా అవ్వాలి. మీరు స్వయం పవిత్రంగా అవుతున్నప్పుడు పిల్లలను కూడా పవిత్రంగా చేయాల్సి ఉంటుంది, తద్వారా వారు కూడా విశ్వానికి యజమానులుగా అవుతారు. ఒకవేళ మీరు ఇప్పుడు వారికి వారసత్వం ఇస్తే ఏమి ఇస్తారు? రాళ్ళు-రప్పలనే ఇస్తారు. అచ్ఛా, చూడండి - అమెరికా ఉంది, అది ఎలా ఉంది? రాళ్ళు-రప్పల వలె ఉంది ఎందుకంటే ఇదంతా సమాప్తం అవ్వనున్నది. ఇప్పుడిక ఎలా మరణిస్తారో చూడండి. పర్వతాలపైన మంచు తుఫాను వచ్చినప్పుడు పక్షులు మొదలైనవన్నీ అంతమైపోతాయి. ఈ బాంబుల తుఫానులు కూడా అటువంటివే. దోమల గుంపు వలె అందరూ మరణిస్తూ ఉంటారు. అందరూ ఎలా మరణిస్తారనేది మనం చూస్తామని మీకు తెలుసు. యుద్ధాలలో చూడండి, ఎంతమంది మరణిస్తారు. ఇక్కడ మృత్యువు అందరి తలపై ఉంది. సత్యయుగములో మృత్యువు యొక్క భయం కూడా ఉండదు ఎందుకంటే అక్కడ అకాల మృత్యువు ఉండదు. మరి

తండ్రి అటువంటి ప్రపంచములోకి తీసుకువెళ్తారు. కావున ఇటువంటి తండ్రి శ్రీమతముపై నడవాలి. వీరు సుప్రీమ్ టీచర్ కూడా కావున పిల్లలు చదువుపై పూర్తి ధ్యానమును ఉంచాలి. చదువుపై గౌరవం లేనివారు చాలా మంది ఉన్నారు. ఎవరైనా చాలా కఠినమైన రోగముతో ఉన్నా, మరణించే స్థితిలో ఉన్నా, వారిని కూడా క్లాసులోకి తీసుకురావాలి. జ్ఞానామృతం నోటిలో ఉండాలి, గంగాతీరంలో ఉండాలి... అప్పుడు తనువు నుండి ప్రాణము పోవాలి అని అంటారు. కావున చదువుపై అంతటి గౌరవం ఉండాలి. ఒకవేళ ఏదైనా తప్పనిసరి పరిస్థితిలో క్లాసులోకి తీసుకురాలేకపోతే వారికి ఇంట్లోనైనా శివబాబా స్మృతిని కలిగించాలి. కానీ పిల్లలకు చదువుపై పూర్తి ధ్యానము లేదు. బాబా అంటారు - రిజిస్టర్ తీసుకువస్తే ఎవరు ఎంతవరకు చదువుతున్నారనేది నాకు తెలుస్తుంది. ఫలానావారు స్వయం చదువుతూ, ఇతరులను కూడా చదివిస్తున్నారా అని బాబా అడుగుతారు కూడా. ఎందుకంటే ఈ వ్యాపారములోనే సంపాదన ఉంది. మిగిలిన అన్ని వ్యాపారాలలో ఉన్నది మట్టే. ఆ బ్రాహ్మణుల చంకలో ఉన్నది గ్రంథము, మీ వద్ద ఉన్నది సత్యము. మీరు సత్యఖండాన్ని స్థాపన చేస్తున్నారు. మీపై పెద్ద బాధ్యత ఉంది, అందుకే జాగ్రత్త వహించాలి. ఇందులో శ్రమ ఉంది. చదవాలి మరియు చదివించాలి కూడా. కేవలం చదవడము మాత్రమే కాదు. మీరు ప్రవృత్తి మార్గము వారు, 8 గంటలు ఇంటి పనులు చేసుకోండి. గవర్నమెంట్ కూడా 8 గంటలు పని చేయండి అని చట్టం జారీ చేసింది. పూర్వము స్టీమర్లు విదేశాల నుండి రాత్రివేళలో వచ్చేవి, అప్పుడు మొత్తం రాత్రంతా కూడా దుకాణం తెరిచి పనిచేసేవారు. మీరు కూడా ఇంటి పనుల నుండి విముక్తులై ఇక ఈ సేవలో నిమగ్నమవ్వాలి. సర్వీస్ చేయడం ప్రభుత్వమే స్వయంగా నేర్పిస్తుంది. తినిపిస్తుంది, తాగిస్తుంది కావున దాని సర్వీస్ కూడా చేస్తారు. ఇక్కడ కూడా మీకు తండ్రి నేర్పిస్తారు కావున మీరు ఈశ్వరీయ సేవను చేయాలి. కేవలం సేవ మాత్రమే కాదు, కేవలం సేవ అంటే కేవలం మీ బుద్ధి కొరకే చేసుకోవడము, స్వయాన్ని మాత్రమే పవిత్రంగా చేసుకోవడము. కానీ మనము భారత్ ను స్వర్గంగా తయారుచేయాలి. కావున మీపై చాలా బాధ్యత ఉంది. ఏ విధంగా ఆ సైన్యంపై బాధ్యత ఉంటుందో, చీఫ్ కమాండర్, క్యాప్టెన్ మొదలైనవారిపై అధిక బాధ్యత ఉంటుందో, ఇక్కడ కూడా అలాగే ఉంటుంది. మంచి-మంచి పిల్లలు ఎవరైతే సెంటర్లు తెరుస్తారో వారు కమాండర్లు. కావున వారిపై బాధ్యత ఉంది. నేను సేవకు బదులు ఎక్కడా డిస్సర్వీస్ చేయడం లేదు కదా అని ప్రతి ఒక్కరూ చూసుకోవాలి. సోదరీ-సోదరులపై అలిగి చదువును వదిలేసే పిల్లలు ఎంతోమంది ఉన్నారు. చదువును వదలడం వలన గురువుకు నింద తీసుకొచ్చేవారిగా అయి ఏ ఆధారమునూ పొందలేరని అనగా సత్యయుగములో ఉన్నత పదవి లభించదని వారు అర్థం చేసుకోరు. ఇక్కడ తండ్రి పిల్లల రిజిస్టరును తెప్పించుకుంటారు, దాని ద్వారా అర్థమైపోతుంది. ఏ విధంగానైతే స్కూల్లో తండ్రి మరియు టీచరు, ఈ బిడ్డ ఎంతవరకు చదువుతున్నాడు అన్నది రిజిస్టరు ద్వారా అర్థం చేసుకుంటారు! చాలా మంది పిల్లలు మొత్తం రోజంతా ఆడుకుంటూ ఉంటారు మరియు స్కూల్ వదిలే సమయానికి, మేము చదువుకుని వచ్చాము అని అంటూ ఇంటికి వస్తారు. కొందరి తల్లిదండ్రులు అసలు రిజిస్టరును కూడా చూడరు కావున వారికి ఈ విషయం తెలియను కూడా తెలియదు. కొందరి తల్లిదండ్రులు పిల్లలు బాగా చదవాలని ఎంతో ధ్యానము ఉంచుతారు. ఇక్కడ శివబాబా అంతర్యామి. సాకారునికి రిజిస్టరును చూపించవలసి ఉంటుంది. బాబా, ఇటువంటి తుఫానులు వస్తున్నాయి అని పిల్లలు అంటారు. బాబా అంటారు, ఈ తుఫానులు అయితే వస్తాయి. ఈ తుఫానులన్నీ ముందు నా వద్దకే వస్తాయి ఎందుకంటే ఎప్పటివరకైతే వీరికి అనుభవం అవ్వదో అప్పటివరకు పిల్లలకు ఎలా అర్థం చేయించగలరు. అచ్ఛా, మిమ్మల్ని మాయ రాత్రంతా హైరానా పరచింది, నిద్ర కూడా పోనివ్వలేదు, సమయం కూడా వ్యర్థము చేసింది! ఇది కూడా దాని బాధ్యత, అది తప్పకుండా ఢీకొంటుంది. కానీ మీ పని ఏమిటంటే, తండ్రిని అంతకు అంతా స్మృతి చేసి మాయను పారద్రోలడము. చాలా మంది పిల్లలు ఎలా ఉన్నారంటే - కొద్దిగా మాయ వచ్చినా సరే వెళ్ళిపోతారు. వైద్యులు ఈ మందును తీసుకుంటే రోగం తిరగబడుతుంది అని అంటారు. కానీ చాలా మంది ఎలా ఉంటారంటే, కాస్త రోగం పైకి వచ్చినా వెంటనే ఆ వైద్యుడిని వదిలేసి ఇంకొకరి వద్దకు వెళ్ళిపోతారు. ఇక్కడ కూడా అలానే ఉన్నారు. జ్ఞానాన్ని వదిలేసి సాధు-సన్యాసుల వద్దకు వెళ్ళిపోతారు. వారేమంటారంటే - అందరూ గృహస్థ వ్యవహారములో ఉండండి, వివాహం చేసుకోండి అని అంటారు కానీ మీరేమో వివాహం చేసుకుని పవిత్రంగా ఉండండి అని అంటారు, ఇదెక్కడి కష్టము. అరే, మేము గృహస్థ వ్యవహారములో ఉంటూ జనక మహారాజు వలె జీవన్ముక్తిని పొందాలి అని మీరు అంటారు, మరి దాని కొరకు ప్రవృత్తిలో ఉంటూ పవిత్రముగా ఉండవలసి ఉంటుంది. ఇది విని చాలా మంది, ఈ విషయం నిజమే కానీ ఈ గమ్యం చాలా ఉన్నతమైనది అని అంటారు. ఇలా అంటూ భయపడిపోతారు. ఉన్నతముగా అయితే వెళ్ళవలసిందే కదా! దిల్వాడా మందిరంలో కూడా ఎలా ఉందంటే - కింద తపస్య చేస్తున్నారు, పైన వారి ప్రారబ్ధమైన స్వర్గము ఉంది. కావున ఈ గమ్యము ఉన్నతమైనది. పైకి ఎక్కితే ప్రేమ రసానుభూతిని పొందుతారు... అనగా వైకుంఠ రసాన్ని పొందుతారు, కింద పడిపోతే ముక్కలు-ముక్కలుగా అయిపోతారు అని అంటారు కదా, కావున చాలా జాగ్రత్తగా నడవాల్సి ఉంటుంది.

భయపడకూడదు.

ఇది గీత యొక్క అథారిటీ అని అంటారు. గీతలైతే ఈ రోజుల్లో చాలా ఉన్నాయి. ఠాగూర్ గీత, గాంధీ గీత మొదలైనవి... ఈ రోజుల్లో ఎవరైతే ఇంటిపై అలుగుతారో, వారు కూడా గీత అర్థాన్ని వివరిస్తారు మరియు వారి పేరు రాసేసుకుంటారు. ఒక గీతలో వంకాయ తినడం వలన ఇలా అవుతుంది, బెండకాయ తినడం వలన ఇలా అవుతుంది... అని రాసారు. ఈ బాబా కూడా రోజు గీతా పఠనము చేసేవారు. ఎక్కడికి వెళ్ళినా సరే, రాజుల వద్దకు వెళ్ళినా సరే గీతా పఠనము తప్పకుండా చేసేవారు. భక్తులు మోసం చేసేవారిగా ఉండరని మనుష్యులు భావిస్తారు. కానీ భక్తులు ఎంతగా మోసం చేస్తారో అంతగా ఇంకెవ్వరూ చేయరు. కావున బాబా అంటారు, పిల్లలూ, చదువును వదలకూడదు. లేదంటే మాయ అనే కొండచిలువ తినేస్తుంది, ఇక తర్వాత పశ్చాత్తాపపడవలసి ఉంటుంది. అప్పుడు ధర్మరాజపురిలో ఒక్కొక్క జన్మ యొక్క సాక్షాత్కారం చేసుకుంటూ శిక్షలు అనుభవిస్తారు, ఇక అడగకండి. ముక్తి మరియు జీవన్ముక్తి గురించి మనుష్యులెవ్వరికి తెలియనే తెలియదు ఎందుకంటే వారు సుఖాన్ని కాకిరెట్టతో సమానమని భావిస్తారు. కావున స్వర్గ సుఖాలు కూడా అలాగే ఉంటాయని భావిస్తారు ఎందుకంటే త్రేతాయుగములో కూడా సీత అపహరించబడ్డారని విన్నారు, మరి అది కూడా దుఃఖమే కదా అని భావిస్తారు. స్వర్గములో ఇటువంటి విషయాలు ఉండవని ఇప్పుడు మీకు తెలుసు. ఇది భారత్ యొక్క కథనే. ఇతర ధర్మాలవారు ఈ డ్రామాలోని ఉపకథల వంటివారు. భారతవాసులకే 84 జన్మలు ఉంటాయి, ఇతర ధర్మాలవారు 84 జన్మలు తీసుకోరు. ఆత్మ, పరమాత్మ చాలాకాలం వేరుగా ఉన్నారు... అని అంటారు. ఇప్పుడు దీని అర్థము తెలియదు. పాడుతూనే ఉంటారు కానీ ఏమీ తెలియదు. ఈ బ్రహ్మ కూడా నిరుపేదగా ఉండేవారు కదా, వీరు కూడా చాలా మంది గురువులను ఆశ్రయించారు. కానీ అంతా మోసము. అందుకే తండ్రి సర్వ ధర్మాని పరిత్యజ... అని అంటారు కదా. వారికి దీని అర్థము ఏమైనా తెలుసా. గీతను చదువుతారు కానీ అడవి చిలుకల వలె చదువుతారు. మీరు పెంపుడు చిలుకల వలె అయి విజయ మాలలో కూర్చబడతారు. ప్రపంచంవారికి ఈ విషయాల గురించి ఏం తెలుసు. ఒకవేళ మీరు వారికి లిటరేచర్ ఇస్తే దానిని పారేస్తారు. జ్ఞాన రత్నాల గురించి వారికేమి తెలుసు. పిల్లలైన మీరు ఎవరైతే కల్పక్రితం దేవతా ధర్మానికి చెంది ఉన్నారో, ఇప్పుడు వారే బ్రాహ్మణులుగా అయ్యారు. ఎవరైతే ఇప్పుడు దేవతలుగా అవుతారో, వారే కల్ప-కల్పము నంబరువారు పురుషార్థానుసారముగా దేవతలుగా అవుతారు, ఇంకెవరూ దేవతలుగా అవ్వలేరు. ఈ అంటు కట్టబడుతుంది కదా. ఆ గవర్నమెంట్ ముళ్ళ అంటు కడుతుంది. ఇక్కడ పాండవ గవర్నమెంట్ దేవతా ధర్మం యొక్క అంటు కడుతుంది. ఎంత తేడా ఉంది. ఎప్పుడైతే దేవతా ధర్మం యొక్క అంటు కట్టడం పూర్తవుతుందో, అప్పుడే ఈ పాత ప్రపంచం యొక్క వినాశనం జరుగుతుంది. కావున వినాశనం యొక్క గుర్తులను మీరు చూస్తూనే ఉన్నారు, డ్రామానుసారముగా యవనులు మరియు కౌరవుల యుద్ధం ఎలా జరగనున్నదో చూస్తారు, నథింగ్ న్యూ. ఇది కొత్త విషయమేమీ కాదు. లేదంటే రక్తపు నదులు ప్రవహిస్తాయని ఎందుకు అన్నారు. హిందువులు ఏమైనా పరస్పరంలో కొట్లాడుకుంటారా. ఇది యవనులు మరియు కౌరవుల యొక్క యుద్ధమే మరియు మనం కూడా ఈ యుద్ధములో ఉన్నాము. వి ఆర్ ఎట్ వార్. ఏ విధంగా అక్కడ కూడా కమాండర్లు, యుద్ధము సరిగ్గా జరుగుతుందా లేదా, ద్రోహులెవరూ లేరు కదా అని చూస్తూ ఉంటారు! ద్రోహులకు చాలా కఠినమైన శిక్ష ఉంటుంది. ఇక్కడ కూడా అలాగే ఉంటుంది. ఒకవేళ ఎవరైనా తండ్రికి చెందినవారిగా అయి మళ్ళీ ద్రోహులుగా అయినట్లయితే, ధర్మరాజపురిలో చాలా కఠినమైన శిక్ష లభిస్తుంది. పిల్లలు సాక్షాత్కారం కూడా చూసారు. కాశీలో కత్తుల బావిలో దూకినప్పుడు, బలి అయినప్పుడు, ఆ సమయంలో అనేక జన్మల పాపాల శిక్షను అనుభవిస్తారు. మళ్ళీ మరుసటి జన్మలో కొత్తగా కర్మలను ప్రారంభిస్తారు. ముక్తిలోకైతే ఎవరూ వెళ్ళరు. ఫలానావారు నిర్వాణం చెందారు అని అంటారు. కానీ ఎవరూ వెళ్ళరు. పతిత-పావనా రండి అని తండ్రిని పిలుస్తారు. సర్వుల సద్గతిదాత ఒక్కరే. ఇది అర్థము చేసుకోవాల్సిన విషయం కదా. తండ్రి వచ్చినప్పుడు అనేకులకు గతి-సద్గతులను ఇచ్చి వెళ్తారు. పవిత్రంగా అవ్వండి అని ఇప్పుడు పరమాత్మ ఆజ్ఞను జారీ చేసారు. మరి ప్రపంచం ఎలా నడుస్తుంది అని వారంటారు. అరే, మీరు ఒక వైపు తినడానికి లేదు, ప్రజలు తగ్గాలి అని అంటున్నారు, మళ్ళీ ఇంకొక వైపు ప్రపంచం ఎలా నడుస్తుంది అని అంటున్నారు! పిల్లలైన మీరు చాలా మంచి రీతిలో అర్థము చేయించాలి. అచ్ఛా!

మధురాతి-మధురమైన ఆత్మిక పిల్లలకు మాత-పిత బాప్ దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్ మార్నింగ్. ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:-

1. ఇంటి పని చేసుకుంటూ కూడా సమయం తీసి ఆత్మిక సేవను తప్పకుండా చేయాలి. స్వయాన్ని సేవను పెంచేందుకు

బాధ్యులుగా భావించాలి. డిస్సర్వీస్ చేయకూడదు.

2. చదివించేవారు స్వయం సుప్రీమ్ టీచరు, అందుకే చదువు పట్ల చాలా-చాలా గౌరవముంచాలి. ఎట్టి పరిస్థితిలోనూ చదువును మిస్ చేయకూడదు.

వరదానము:- ఏకాగ్రత యొక్క అభ్యాసము ద్వారా మనసు-బుద్ధిని అనుభవాల సీటుపై సెట్ చేసుకునే నిర్విఘ్న భవ

ఏకాగ్రతా శక్తి సహజంగానే నిర్విఘ్నంగా చేస్తుంది. దీని కోసం మనసు మరియు బుద్ధిని ఏదైనా అనుభవం అనే సీటుపై సెట్ చేసుకోండి. ఏకాగ్రతా శక్తి స్వతహాగానే ''ఒక్క తండ్రి తప్ప ఇంకెవ్వరూ లేరు'' - ఈ అనుభూతిని చేయిస్తుంది. దీని ద్వారా సహజంగానే ఏకరస స్థితి తయారవుతుంది, సర్వుల పట్ల కళ్యాణ వృత్తి ఉంటుంది. ఏకాగ్రత యొక్క అభ్యాసం ద్వారా పరస్పరంలో సోదరులము అన్న దృష్టి ఉంటుంది. వారిని ఎప్పుడు ఏ బలహీన సంస్కారము గాని, ఏ ఆత్మ గాని లేక ప్రకృతి గాని, ఏ రకమైన రాయల్ మాయ గాని కలవర పెట్టలేదు.

స్లోగన్:- క్షణంలో విస్తారాన్ని సారంలోకి ఇముడ్చే అభ్యాసమే అంతిమ సర్టిఫికెట్ ను ఇప్పిస్తుంది.